నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

శుక్రవారం 8 డిసెంబర్ 2023 FRIDAY, DECEMBER 8, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 8

# ఉత్తమ్‌కు హోం.. వెంకట్‌రెడ్డికి మున్సిపల్

## ఉమ్మడి జిల్లాకు రెండు మంత్రి పదవులు

సూర్యాపేట జిల్లా నుంచి ఒకరికి,
నల్లగొండ జిల్లా నుంచి మరొకరికి దక్కిన అవకాశం

6లో..







హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కాంగ్రెస్ సర్కారులో ఉమ్మడి జిల్లాకు రెండు మంత్రి పదవులు దక్కాయి. హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి గెలిచిన నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డికి హోం శాఖ, నల్లగొండ నుంచి విజయం సాధించిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మున్సిపల్ శాఖ కేటాయించారు. గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు వీరిద్దరూ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఉమ్మడి జిల్లా నుంచి తొలి మంత్రిగా సూర్యాపేట నుంచి గెలిచిన గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి అవకాశం రాగా ఆయన రెండు పర్యాయాలు మినిస్టర్‌గా పనిచేశారు.

– సూర్యాపేట, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ)

# చలి గాలికి జర భద్రం



**తుఫాన్‌తో ఒక్కసారిగా మారిన వాతావరణం**

- రోజురోజుకూ పడిపోతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు
- పగటి ఉష్ణోగ్రతలు 16 డిగ్రీలుగా నమోదు
- అప్రమత్తంగా లేకుంటే వ్యాధులు ప్రబలే అవకాశం
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు



రాజపేటలో చలిమంట కాగుతున్న చిన్నారులు

మధ్య పేజీల్లో..

*అసలే శీతాకాలం.. ఆపై తుఫాను ప్రభావం. రోజంతా అత్యంత చల్లని వాతావరణం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీల మేర తక్కువగా నమోదవుతున్నాయి. పగటి సమయాల్లోనూ చలి తీవ్రత ఉంటున్నది. దాంతో జనం తప్పనిసరి అయితే తప్ప బయటకు రావడం లేదు. వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. దగ్గు, జలుబు, ఆస్తమా, న్యుమోనియా, చర్మ సంబంధ వ్యాధులు ఇబ్బంది పెడుతాయని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు.*

– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ)

# నేటి నుంచి అర్వపల్లి ఉర్సు



8లో..

- రెండు రోజులు జరుగనున్న హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా ఉత్సవాలు
- తొలిరోజు గంధం ఊరేగింపు.. రాత్రి ఖవ్వాలి
- ఉమ్మడి జిల్లాతోపాటు రాష్ట్ర నలుమూలల నుంచి రానున్న భక్తులు

# సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- 2022-23 వానకాలం బియ్యం 84 శాతమే రాక
- రైస్ మిల్లర్స్‌తో కలెక్టర్ హనుమంతు కె.జెండగే సమావేశం
- ధాన్యం కొనుగోళ్లను వారంలోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

వివరాలు 8లో..




రైస్ మిల్లర్లు, అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే.జెండగే